# ఇదేమి రహదారి.. ఎందుకింత నిర్లక్ష్యం

- రోడ్ల మరమ్మత్తులు మరిచారు
- ప్రాణాలు పోతున్న పట్టించుకోరే... మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు




**ములకలపల్లి , అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:** నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రజలకు ప్రాణాపాయం ఎదురవుతున్న దమ్మపేట పాల్వంచ రహదారి గుంతల మయమైన ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ నిర్లక్ష్యాన్ని వీడడం లేదని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ములకలపల్లి మండలంలోని శుభకార్యానికి వెళుతున్న ఆయన అంకంపాలెం దాటిన తర్వాత

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 23 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5



## కొత్తగూడెంలో దేశంలోనే

# తొలి ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ

- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వీసీ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ
- ఆధునిక మౌళిక సదుపాయాలతో ప్రతిష్టాత్మక ప్రణాళిక
- సి ఎస్ ఆర్ నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:** దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్త గూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటి
ష ్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్ లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు.యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోదని అన్నారు ,.ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

**ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి" – మంత్రి తుమ్మల**

యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని

మిగతా 2 లో...



# లైవ్ హుడ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు సాధించాలి

- జిల్లా వ్యాప్తంగా మోడల్ యూనిట్లను స్థాపించాలి
- ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యురాలు అయి ఉండాలి
- రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయాలి
- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి:** కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏపీ ఎంలు ఏపీ ఎంఎస్, సీసీల తో సమగ్ర సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మిగతా 2 లో...



# మీకు రామానుగ్రహం కలుగుగాక...

- దాతల సహకారంతోనే రామాలయం దినదినాభివృద్ది
- గోశాల, భక్తరామదాసు ట్రస్టు, వసతి గదులకు మరిన్ని విరాళాలు అందించాలి.
- భద్రాచలం దేవస్థానం ఈవో కె.దామోదరరావు
- దేవస్థానంకు విరాళాలు అందజేసిన దాతలను ఘనంగ సత్కరించిన దేవస్థానం అధికారులు
- దేశవ్యాప్తంగా తరలివచ్చిన దాతలకు ఉచిత వసతి, స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాల అందజేత
- దేవస్థానం తీరుపై పలువురు దాతల అసంతృప్తి?

**భద్రాచలం, అక్టోబరు 22,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అధ్యర్యంలో రామాలయంశు వివిధ రూపాల్లో విరాళాలు అందజేసిన దాతలను, రాజపోశకులను దేవస్థానం తరపున ఘనంగా సత్కరించారు. భద్రాచలంలోని దేవస్థానంకు చెందిన మారుతి సదనంలో దాతల సత్కార కార్యక్రమం దేవస్థానం ఈవో దామోదర్రావు ఆధ్వర్యంలో నిర్వహించగా దేశవ్యాప్తంగా రామాలయంకు వివిధరూపాయల్లో విరాళాలు అందజేసిన దాతలు తరలివచ్చారు. దాతలకు నెల రోజుల ముందు నుంచే దేవస్థానం అధికారులు తగిన సమాచారం ఇచ్చారు. దీంతో బుధవారం ఉదయంకే దాతలు భద్రాచలం చేరుకున్నారు. ముందుగా దాతలు ఉదయం రామాలయంలో స్వామి వారి దర్శనం చేసుకోవడంతో పాటు వారికి వేద ఆశీర్వచనంను ఆలయ వేద పండితులు అందించారు. అనంతరం మారుతి సదనంలో జరిగిన దాతల సత్కార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా దేవస్థానం ఈవో కె.దామోదర్రావు దాతలనుద్దేశించి మాట్లాడుతూ

మిగతా 2 లో...

## ఇదేమి రహదారి.. ఎందుకింత నిర్లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

రహదారి భారీ గుంతలు పడడంతో పరిశీలించి, స్థానికులను అడిగి ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందాం దాచుకుందామనే పథకాన్ని తప్ప ప్రజా సంక్షేమాన్ని మరిచిందన్నారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న చేసింది ఏమీ లేదని గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులను కూడా గాలికి వదిలేసారన్నారు. మళ్లీ గెలుస్తామో లేదో అని ప్రజా సంక్షేమాన్ని మరిచి స్వలాభమే ధ్యేయంగా పనులు చేస్తున్నారన్నారు రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మత్తులు చేపట్టకపోతే త్వరలోనే ధర్నాకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## లైవ్ హుడ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు సాధించాలి



(మొదటి పేజీ తరువాయి...)

అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా, నాన్‌పర్ఫామెన్స్ రుణాలు ఎన్ పి ఏ లైవ్ హుడ్ యూనిట్ల ఏర్పాటు, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, మహిళా సమాఖ్య గ్రూపుల ఏర్పాటు, వెదురు సాగు వంటి ప్రధాన అంశాలపై మాట్లాడారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయడం అత్యవసరం అని ,. ప్రతి మండలంలో రుణాల స్థితి, ఏ ఊరిలో ఎక్కువ బకాయిలు ఉన్నాయో గుర్తించి, వివిధ నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రుణాల వసూళ్ల కోసం వారికి చివరి అవకాశం గా యూనిట్లను స్థాపించి , సంబంధిత యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని రుణ రికవరీకి ఉపయోగించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా లైవ్ హుడ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, వాటి కోసం అవసరమైన స్థలాలను గుర్తించమని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సూచించిన విధంగా, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం వంటి యూనిట్లను ఒకే షెడ్ లో నిర్వహించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సమగ్రత వ్యవసాయం ద్వారా, రైతులు , స్వయం సహాయక సంఘాలు అధిక ఆర్థిక లాభాలను పొందగలుగుతారని అన్నారు, రాబోయే 15 రోజులలో, మొదటి ఐదు రోజుల్లో జిల్లా స్థాయిలో ఒక మోడల్ యూనిట్ ను, తరువాతి ఐదు రోజుల్లో ప్రతి ఏపీఎంలు మండలంలో ఒక యూనిట్ ను, చివరి ఐదు రోజుల్లో ప్రతి సీసీలలు మోడల్ యూనిట్లను స్థాపించమని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధంగా, అన్ని మండలాల్లో సమానమైన అభివృద్ధి, సమగ్రత వ్యవసాయ విధానాల ప్రాథమిక నమూనాలు రూపొందించబడతాయని, అక్టోబర్ మోసం చివరి నాటికి జిల్లా వ్యాప్తంగా 100 కొర్రమీను చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు మహిళా సమాఖ్య గ్రూపులను గుర్తించి వారికి రుణ సహాయం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని పత్రాలను బ్యాంకులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు 4.50 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని చేపల పెంపకంతో పాటు కౌజు పిట్టలు నాటు కోళ్లు మరియు మేకల పెంపకం చేపట్టడం ద్వారా అధిక లాభాలు గడించవచ్చని వివరించారు. మహిళా సమాఖ్య సంఘాల కొత్త గ్రూపుల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు త్వరితంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కిషోర్ బాలికలు నుండి పెద్ద మహిళల వరకు ప్రతి ఒక్కరు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండేలా చూడాలని, మహిళలకు సంబంధించిన సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని ఆదేశించారు. సంఘాలలో గ్రూపు సభ్యులుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి జిల్లావ్యాప్తంగా ఉన్న సర్ప్ ఏపీఎంలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ



(మొదటి పేజీ తరువాయి...)

మంత్రి అధికారులను ఆదేశించారు.విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్ ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్ గా తీర్చిదిద్దాలని సూచించారు.

### పీహెచ్డీ కోర్సులు వచ్చే ఏడాది నుంచే

ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ యు జి , పోస్ట్ గ్రాడ్యుయేట్ పీజీ కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే పీహెచ్డీ కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యు జి సి తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.

"ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని మంత్రి తుమ్మల అన్నారు,

### సి ఎస్ ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ముందుకు

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్ఎండిసి సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు, సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు.వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్ లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని" అధికారులను ఆదేశించారు.

### 300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా–ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు.

"ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారని, ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది" అని మంత్రి అన్నారు,

### తెలంగాణ విద్యా రంగంలో నూతన యుగానికి నాంది

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు."భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది.మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# మీకు రామానుగ్రహం కలుగుగాక......





(మొదటి పేజీ తరువాయి...)

భద్రాద్రి రామాలయం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతోందని, ఆలయాభివృద్ధిలో ఎందరో దాతల సహకారం దాగి ఉందని, మీలాంటి దాతల సహకారంతో దేవస్థానం మరింతగా అభివృద్ధి చెందేందుకు భద్రాద్రి రామయ్యకు మీకు తోచిన సహాయ సహకారాలు అన్ని రూపాల్లో అందించేందుకు ముందుకు రావాలని కోరారు. భద్రాద్రి రామయ్య అంటే ప్రపంచ వ్యాప్తంగా పేరున్న ఆలయమని ఇంతటి పవిత్రమైన అలయంకు మీరిచ్చే అందించే సహాయ సహకారాలు చరిత్రలో ఎల్లప్పుడూ నిలిచిపోతాయని పేర్కొన్నారు. భద్రాద్రి దేవస్థానం గోశాల, నిత్యన్నదానం, రామాలయంకు బంగారం, వెండి, భక్తరామదాసు ట్రస్టుతో పాటు ఇతర అంశాలకు మీకు తోచిన విధంగా తగిన సహాయ సహకారాలు ఏ రూపంలో అయినా అందించే వీలుంటుందని అన్నారు. ఇప్పటి వరకు మీరు అందించిన సహకారం మరువలేనిదని, మరింతగా సహకరించేందుకు దాతలు ముందుకు రావాలని ఈవో దాతలను కోరారు.

### దాతలకు ఘనంగా సత్కారం, రామయ్య దర్శనం

దాతల సత్కార కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంశు హాజరైన దాతలకు వసతి సదుపాయంతో పాటు ఉదయం అల్పాహారం అందించారు. అలాగే రామాలయంలో ప్రత్యేక అర్చన, స్వామి వారి దర్శనం, తీర్థ ప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం మారుతి సదనంలో దేవస్థానం ఈవో చేతుల మీదుగా ఘన సత్కారం అందించారు. దాతల దంపతులకు కండువా, జాకెట్, స్వామివారి లడ్డూ ప్రసాదం, మూలవరుల చిత్రపటంతో కూడిన బ్యాగ్లను వారికి అందజేశారు. అలాగే దాతలకు సంబంధించిన సమగ్ర వివరాలను తీసుకున్నారు. అనంతరం దేవస్థానం తరపున స్వామి వారి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ దాతల సత్కార కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్రావుతో పాటు ఏఈవోలు శ్రావణ్ కుమార్, భవానీ రామకృష్ణ, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ఇంజనీరింగ్ ఈఈ రవీందర్ తో పాటు వైదిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

### దేవస్థానం తీరుపై పలువురు దాతల అసంతృప్తి?

దేవస్థానం దాతల విషయంలో వ్యవహరిస్తున్న తీరుపై కొందరు దాతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదని వాపోయారు. అలాగే ఓ మహిళ దాత ఇచ్చిన విరాళంకు సంబంధించి ఇంత వరకు ఎటువంటి బాండ్ రసీదు అందించలేదని అన్నారు. అలాగే ఇతర సమయాల్లో భద్రాచలం రామాలయంశు వచ్చిన సమయంలో దర్శన విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని చాలాసార్లు ఇలాంటి పొరపాట్లను అలయాధికారుల దృష్టికి తీసుకెళ్లినా మళ్లీ అలాగే జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు దాతలకు సత్కారం విషయంలో సముచిత ప్రాధాన్యం అవ్వలేదని, కార్యక్రమ నిర్వహణ సైతం దాతలను ఆకట్టుకునే విధంగా రూపొందించలేదని పేర్కొనడం గమనార్హం.





## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక చేయూత

- సీఎం సహాయనిధి కోసం ఎమ్మెల్యే జారె చొరవ
- ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులు సమర్పించిన ఎమ్మెల్యే జారె




**దమ్మపేట, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్‌ఎఫ్) కోసం స్వీకరించిన 120 దరఖాస్తులను బుధవారం సంబంధిత అధికారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉపశమనాన్ని పొందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా, వైద్య చికిత్స అవసరమున్న ప్రతి అర్హత కలిగిన కుటుంబం తమ వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అందజేయాలని ఆయన కోరారు. అర్హులైన వారికి ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల ద్వారా ఉచిత వైద్య సహాయం అందేలా పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.

## కార్తీకమాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 22,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉదయం వేళ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రాల నినాదాలతో వాతావరణం పవిత్రతతో నిండిపోయింది. ఆలయ ప్రాంగణం భక్తుల సందోహంతో కిక్కిరిసిపోయింది.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దీపాలు వెలిగించి, పుష్పాలతో స్వామివారిని ఆరాధిస్తూ భక్తి భావంతో ప్రార్థనలు చేశారు. స్త్రీ పురుషులు, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కార్తీక దీపాలు వెలిగించి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.భక్తులు స్వామివారి ఆలయంలోకి ప్రవేశించడానికి క్యూలైన్లలో నిలబడి, “హర హర మహాదేవ” నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఆలయ ప్రాంగణం పూలతో, దీపాలతో అలంకరించబడింది. సాయంత్రం వేళ వెలిగించిన దీపాలు, భక్తుల భజనలు కలసి ఒక ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి.ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు. నీరు, ప్రసాదం, దీపాల సామాగ్రి అందుబాటులో ఉంచారు. ఆలయ ఆవరణలో సాయంత్రం శివభజనలు, లింగాస్తకం పారాయణం, దీపారాధన కార్యక్రమాలు జరిగాయి.భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. “కార్తీకమాసంలో శివారాధన చేయడం మహా పుణ్యప్రదమని” పూజారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మల్లెల నరసింహారావు, వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణచంద్రరావు, ఈవో పి.వి. రమణ స్వామివారికి మహానైవేద్యం సమర్పించారు.రాత్రి సమయంలో దీపోత్సవం ప్రత్యేకంగా నిర్వహించబడింది. వందలాది దీపాలతో వెలిగిన ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ప్రకాశంతో మెరిసిపోయింది. ఆలయాన్ని దర్శించిన ప్రతి భక్తుడు భక్తి పరవశంతో స్వామివారిని కీర్తించారు.పూజారులు తదుపరి రోజుల్లో సహస్రదీపారాధన, ఏకాదశ రుద్రాభిషేకం, శివపార్వతి కల్యాణం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులు తమ ఇళ్ల ముందు కూడా దీపాలు వెలిగించి ఆ ప్రాంతమంతా ఉత్సాహంగా మారింది. కార్తీకమాసంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలందరికీ ఆత్మసంతృప్తిని కలిగించాయని భక్తులు తెలిపారు.







# చర్ల సిహెచ్ సిలో మెరుగైన వైద్య సేవలు







**చర్ల, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, డి సి హెచ్ రవి బాబు చొరవతో చర్ల సిహెచ్ లో వైద్య సేవలు మెరుగుపడుతూ మండల వాసులకు సిహెచ్ లోని వైద్య బృందం చే వైద్యాన్ని అందిస్తున్నారు.ఈ సందర్భగా బుధవారం చర్ల మండలంలోని సిహెచ్ లో దంత వైద్య విభాగం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా డాక్టర్ తెల్లం వెంకటరావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి దంత విభాగపు గదిని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం చర్ల మండలంలో వైద్య సేవలు మెరుగు పరచడానికి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితీష్‌వి పాటిల్ తో పాటు మా వంతు కృషి మేము చేస్తున్నామని మండలంలోని వారికి ఏదైనా సమస్య వచ్చినట్లయితే వైద్యం కోసం 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలానికి వెళ్లి చికిత్స చేయుంచుకునే పరిస్థితిని అని ప్రస్తుతం చర్ల మండలంలో సిహెచ్ లో వైద్య సేవలను మెరుగుపరుస్తూ డాక్టర్ల బృందాన్ని నియామకం చేశామని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన చికిత్స అందిస్తున్నామని తెలియజేశారు . మండల ప్రజలకు ఏదైనా ఎమర్జెన్సీ సమస్య వచ్చినట్లయితే దగ్గరలో ఉన్న సిహెచ్ సి కి వారు వచ్చి చూపించుకోవచ్చని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని మందులు రక్త పరీక్షలు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా డిసిహెచ్ రవిబాబు మాట్లాడుతూ చర్ల మండలంలో వైద్య సేవలు మెరుగు కోసం కృషి చేసిన జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్ కు , భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చర్ల మండలానికి వైద్యులు ఒకప్పుడు రావడానికి ఇష్టపడేవారు కాదని ఏజెన్సీ అని కొంత ఆలోచించేవారని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఈ చర్ల మండలాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మొదట ఎంబీబీఎస్ వైద్యునితో నియామకం జరిపి దంత వైద్యులు, చిన్నపిల్లల వైద్యులు, మత్తు డాక్టరు , స్త్రీల వైద్యురాలను నియమించటం జరిగింది అని అన్నారు . జిల్లా మొత్తంలో 7 వైద్య కేంద్రాలలో స్త్రీ వైద్య నిపుణులను నియమించామని దానిలో భాగంగానే చర్ల మండలంలో కూడా స్త్రీల వైద్యురాలిని నియమించామని డిసిహెచ్ రవి బాబు తెలియజేశారు.చర్ల సిహెచ్ సి లో డయాలసిస్ సెంటర్ ప్రారంభించామని కిడ్నీ బాధితులు ఈ వైద్య సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారని సిహెచ్ సి లో వైద్య సేవలు మెరుగు పడటంతో ప్రతిరోజూ 250 నుంచి 300 మంది వరకు రోగులు వచ్చి మెరుగైన వైద్య చికిత్స పొందుతున్నారని తెలియజేశారు. రానున్న రోజుల్లో నూతనముగా కొత్త భవనాన్ని ఏర్పాటు చేసి వైద్యుల నియామకాన్ని కూడా నియమించే అవకాశం ఉన్నదని ఒక ఎండి జనరల్ ఫిజీషియన్ ని , జనరల్ సర్జెన్ డాక్టర్ లను కూడా నియమిస్తామని అలాగే సికిల్ సెల్ ఎనీమియా తో బాధపడే వారికి రక్తాన్ని భద్రపరిచే గది కూడా ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని డి సి హెచ్ రవిబాబు తెలియజేశారు. స్త్రీల వైద్యనిపురాలు ఉన్నందున వారం రోజుల్లో గర్భిణీ స్త్రీలకు అందుబాటులో అల్ట్రా స్కానింగ్ కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని త్వరలో అది కూడా ప్రారంభమై చర్ల సిహెచ్ లో మండల వాసులకు సేవలు అందించబడుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్ల సిహెచ్సి ని అభివృద్ధి పథంలో నడిపి మండల వాసులకు మెరుగైన వైద్యం అందించే దిశగా మా ప్రయత్నాలు సాగుతున్నాయని దానికోసం ప్రతి నిత్యం మేము ఆలోచిస్తున్నామని కావున చర్ల సిహెచ్ లో నిపుణులైన వైద్యులు ఉన్నందున మండల వాసులు మెరుగైన వైద్య సదుపాయాలని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల సిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ సాయి వర్ధన్, డిసిహెచ్ రవి బాబు, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ గీతానంద్, ఆస్పత్రి సిబ్బంది పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి



**దమ్మపేట, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ 124వ జయంతి సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన కొమరం భీమ్ స్ఫూర్తి మనందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని , ఆయన ఆత్మస్ఫూర్తితో ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘ నాయకులు కురసం చిన్నరాజు, ఊకే రాంబాబు, కొర్సా వీధరాజు, పెనుబల్లి రమేష్, తాటి సాయి, ధారబోయిన నాగబాబు, మీడియం కృష్ణ, కూరం శ్రీను నాయక, గుళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత దమ్మపేట కోసం చైతన్యం కార్యక్రమం



**దమ్మపేట, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు “చైతన్యం – డ్రగ్స్‌పై యుద్ధం” కార్యక్రమం భాగంగా ఈరోజు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, దమ్మపేటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట పోలీసులు విద్యార్థులకు గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి చట్టపరమైన ఫలితాలు, మత్తు పదార్థాలపై అవగాహన పెంపు గురించి కూలంకుషంగా వివరించారు. దమ్మపేట మండలాన్ని గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నెలరోజుల పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్సై బాలస్వామి, పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో దేవస్థానం ఈవో ప్రత్యేక పూజలు





**భద్రాచలం, అక్టోబరు 22,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శివాలయంలో దేవస్థానం ఈవో దామోదర్రావు దంపతులు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయ అర్చకుల ఆధ్వర్యంలో వారికి ఆశీర్వచనం అందజేశారు. అలాగే కార్తీకమాసం తొలి రోజు సందర్భంగా పవిత్ర గోదావరిలో మహిళలు నదీ స్నానమాచరించి గోదావరి నదికి నదీ హారతులు సమర్పించారు.

## భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం



**భద్రాచలం, అక్టోబరు 22, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి నిత్యకల్యాణ వేదిక వద్ద బుధవారం సందర్భంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపం వద్ద స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను అర్చకులు నిర్వహించారు.

## ప్లాంటేషన్ నరికి వేత పై కొనసాగుతున్న విచారణ

- మొన్న టాస్క్ ఫోర్స్ సందర్శన.
- నేడుడివిజనల్ ఫారెస్ట్ అధికారి విసిట్.



**జూలూరుపాడు అక్టోబర్ 22 ప్రజా జ్యోతి** జూలూరుపాడు మండల పరిధిలోని గుండెపుడి అటవీలో జామాయిల్ కర్రలు నరికిన ఘటనపై అధికారులు వరుస సందర్శనలు చేస్తున్నారు గత రెండు రోజుల క్రితం టాస్కోఫోర్స్ అధికారులు పరిశీలించగా బుధవారం ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు టాస్కోఫోర్స్ అధికారులతో కలిసి ప్లాంటేషన్ నరికిన ప్రదేశాన్ని పరిశీలించారు.

## నిరుపేద విద్యార్థినికి ల్యాప్టాప్ అందజేత

**భద్రాచలం, అక్టోబరు 22,ప్రజాజ్యోతి :** బీటెక్ లో సీటు సాధించిన భద్రాచలంకు చెందిన నిరుపేద విద్యార్థిని నలజాల లిఖితకు భద్రాచలం ఎస్సై సతీష్ చేతుల మీదుగా బుధవారం ల్యాప్ టాప్ అందించారు. చిరు వ్యాపారి అయిన నలజాల శ్రీను కుమార్తె లిఖిత బీటెక్ లో ఉచిత సీటు సాధించినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు పడుతుండటంతో గుర్తించిన రామాలయ వర్తక 7. సంఘం వారు ఆర్థిక సహకారంతో ల్యాప్టాప్ను దనకొండ రాఘవయ్య, వెంకట దుర్గ, ప్రసన్నకుమార్, మహ్మద్ జిందా, పుల్లగిరి నాగేంద్రబాబుల సహకారంతో అందించారు.

# ఏమైంది సార్... చితకబాదారు..!

- గిరిజన యువకులపై పోలీసుల దాడి.
- ఆదివాసి జేఏసీ ఆగ్రహం.







**పాల్వంచ (రూరల్), అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో గిరిజన యువకులపై పోలీసులు దాడి చేసిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన రేపింది. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వారినే పోలీసులు లాకప్‌లో పెట్టి చితకబాదినట్లు ఆరోపణలు రావడంతో పట్టణం మొత్తం ఉద్రిక్తతతో మిన్నంటింది. ఈ ఘటనపై ఆదివాసి జేఏసీ రాష్ట్ర కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యుడైన ఎస్‌హెచ్‌ఓ సుమన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. అక్టోబర్ 18న పాల్వంచ వికలాంగుల కాలనీలో చోటు చేసుకున్న సామాజిక వివాదంపై ఫిర్యాదు చేసేందుకు గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.అయితే ఎస్‌హెచ్‌ఓ సుమన్ ఫిర్యాదు స్వీకరించకుండా దుర్వచనాలు ఉపయోగించి కులవివక్షతో ప్రవర్తించాడని ఆరోపించారు. అనంతరం కోమిడి వీరస్వామి,సోడీ వంశీలను ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లాకప్‌లో ఉంచి శారీరకంగా హింసించారని బాధితులు తెలిపారు. ప్రస్తుతం వీరస్వామి,వంశీలు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వారిని ఆదివాసి జేఏసీ రాష్ట్ర నాయకులు వాసం రామకృష్ణ దొర, పాయం సత్యనారాయణ,ఎలకం రామకృష్ణ,పడిగ ప్రశాంత్ తదితరులు పరామర్శించి సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

తరువాత విలేకరులతో మాట్లాడిన నేతలు —

“గిరిజనులపై కులవివక్షతో వ్యవహరించిన ఎస్‌హెచ్‌ఓ సుమన్‌ను వెంటనే సస్పెండ్ చేయకపోతే దశలవారీగా ఆందోళనలు చేపట్టి,అవసరమైతే పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తాం”అని హెచ్చరించారు.బాధితులు వీరస్వామి, వంశీలు మాట్లాడుతూ — “ఒక గిరిజన యువతి,అగ్రకులానికి చెందిన యువకుడి మధ్య జరిగిన వివాదంపై గ్రామ పెద్దలతో కలిసి చర్చించటానికి వెళ్లాం.కానీ ఎస్‌హెచ్‌ఓ సుమన్ మాతో దురుసుగా ప్రవర్తించి,లాకప్‌లో పెట్టి కొట్టాడు.మేము ఫిర్యాదు చేసేందుకు వెళ్లి దెబ్బలు తిన్నాం” అని వాపోయారు.ఈ ఘటనపై పాల్వంచలో ఆదివాసి సంఘాలు,గిరిజన జేఏసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధితులకు న్యాయం చేయాలని,పోలీస్ వ్యవస్థలో కొనసాగుతున్న కులవివక్ష ధోరణిని అరికట్టాలని డిమాండ్ చేశాయి.“గిరిజనులు తమ సమస్య చెబితే హింసిస్తారా? ఇది చట్టవ్యతిరేకం.పోలీస్ శాఖ తక్షణ చర్య తీసుకోవాలి” అని నేతలు అన్నారు.ఈ ఘటనతో పాల్వంచ పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది.పోలీసుల ప్రవర్తనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.సామాన్య ప్రజల భద్రత కోసం ఉన్న పోలీసులు భయానికి కారణం అవుతారా? అని ప్రశ్నలు వినిపిస్తున్నాయి.గిరిజనుల హక్కుల కోసం ఎప్పటికప్పుడు పోరాడుతున్న ప్రజా సంఘాలు ఈ ఘటనను “కులవివక్షతో కూడిన పోలీసు అఘాయిత్యం”గా అభివర్ణిస్తూ,విచారణ జరిపి బాధ్యులను శిక్షించాల్సిన అవసరం ఉందని చెబుతున్నాయి.

## ఘనంగా కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలు



**భద్రాచలం, అక్టోబరు 22,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో మన్యం వీరుడు కొమరం భీమ్ 124వ జయంతి వేడుకలను ఆదివాసీ సంఘాల నాయకుల – ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు పూనెం కృష్ణ, సోయం జోగారావు, కారం పుల్లయ్యలు స్థానిక మార్కెట్ సెంటర్లోని కొమరంభీమ్ విగ్రహానికి పూలమాల 3 వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసీల హక్కుల కోసం పోరాడారని, a యన త్యాగ నిరతిని మనం ఎన్నటికి మరిచిపోకూడదన్నారు. జోడేఘాట్ ప్రాంతంలో ఆయన ఉద్యమానికి కేంద్రంగా ఉండేదని అతని పోరాటం, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గోండు వీరుడు, నాయకుడు –స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమించాలని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో తరతరాలుగా సాగు చేస్తున్న 3 భూములకు అటవీ హక్కుల ఉర్తింపు చట్టం ప్కారం హక్కు పత్రాలు ఇచ్చిన వారికి విద్యుత్తు సోలార్ సౌకర్యం కల్పించి ఆదివాసీ రైతులను ఆదుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారను. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి – కుంజా శ్రీను, ఆదివాసీ నాయకులు తెల్లం నరేష్, కుంజా విజయ, సోడే పృధ్వి, గణేష్, నవీన్, శ్రీను పాల్గొన్నారు.

## మత్తు జీవితాన్ని చిత్తు చేస్తుంది

- మాదకద్రవ్యాల పట్ల అవగాహన అవసరం.. అఖిల అదనపు ఎస్ ఐ. అశ్వారావుపేట

**అశ్వారావుపేట, అక్టోబర్ 22,ప్రజా జ్యోతి:** మాదక ద్రవ్యాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అశ్వారావుపేట అదనపు ఎస్ ఐ అఖిల అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు" చైతన్యం" పేరుతో మాదక ద్రవ్యాల నియంత్రణ, వినియోగంపై కలిగే ఇబ్బందులను నియోజకవర్గ కేంద్రంలోని వికేడివిఎస్ రాజు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తుమందులు కుటుంబాలను, ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని, అవగాహన అత్యావశ్యమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, దాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యమని, యోగా వంటి ఆరోగ్య అంశాల పట్ల ఆసక్తి కలిగి ప్రతి రోజు సాధన చేయడం వల్ల ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. మాదక ద్రవ్యాలు, మత్తు మందులు ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీయడమే కాకుండా ఆర్థికంగా, మానసికంగా కుటుంబాలను నాశనం చేస్తుందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలు చుట్టుపక్కల ఎటువంటి విక్రయాలు, కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నామని మీరు కూడా పోలీసులకు సహకరించాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తుమందుల ఉత్పాదకత, సరఫరా, రవాణా, విక్రయాలు, వినియోగం జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

- విద్యార్థులకు సి ఐ సూచన




**ఆళ్ళపల్లి,అక్టోబర్22,ప్రజాజ్యోతి:** విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు బానిస అవ్వడం వాళ్ళ భవిష్యత్ అంధకారం అవుతుంది మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సి ఐ సత్యనారాయణ సూచించారు. బుధవారం ఆళ్ళపల్లి స్థానిక పాఠశాల విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై విద్యార్థులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు డ్రగ్స్ పై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల నిరసన నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలు...




**టేకులపల్లి,అక్టోబర్22, ప్రజాజ్యోతి:** మావోయిస్టుల నిరసన నేపథ్యంలో టేకులపల్లి మండలంలోని బోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సంపత్ నగర్ లో పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి బృందితో కలిసి ముమ్మరం గా వాహన తనిఖీలు చేస్తూ చుట్టు పక్కల ఉన్న ప్రాంతాలను జల్లెడ పట్టారు.రహదారిపై వస్తున్న ప్రతి యొక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు. వాహనదారుడు బయటకు వచ్చేటప్పుడు తమ వాహనంకు సంబందించిన ధ్రువపత్రాలను వెంట తీసుకోని రావాలని వాహనదారులకు ఎస్సై సూచించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకొని ఆధార్ కార్డు, వాహన పత్రాలు పరిశీలించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం

- కె.ఎల్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో అవగాహన కార్యక్రమం




**పాల్వంచ(రూరల్), అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు 'చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం' కార్యక్రమం కింద బుధవారం పాల్వంచలోని కె.ఎల్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,డ్రగ్స్ అలవాటు వల్ల కలిగే శారీరక–మానసిక నష్టాలు,డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలు, చదువులో రాణించే మార్గాలపై విద్యార్థులకు వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. సతీష్,పాల్వంచ రూరల్ ఎస్ఐ బి. సురేష్,కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- మాదక ద్రవ్యాల నియంత్రనకు చైతన్యం కార్యక్రమం
- జిల్లా ఎస్పి రోహిత్ రాజు



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:** మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి అని,డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం, ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడారు, జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీ–అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచనలు జారీ చేశారు, ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అని అన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, మ్యూజిక్, డాన్స్, పరిశుభ్రత పై నెలకు ఒకసారి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చైతన్యం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం ద్వారా మా దగ్గర నియంత్రణకు కాటన్ సెర్చ్ లు, సైకిల్ ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను నష్టాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. తెలంగాణలోని మొట్టమొదటిసారిగా మా దగ్గర రవాణా చేస్తూ పట్టుబడిన వారికి పి అండ్ పి ఎస్ నమోదు చేయడం జరుగుతుందని, రానున్న రెండు వారాల్లో ఇది అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని అన్ని శాఖలు సమన్వయంతో మాదక ద్రవ్యాలను నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వి వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ దత్తత తీసుకున్న కొండరెడ్ల గ్రామాల అభివృద్ధికి ఐటీడీఏ చొరవ

- గిరిజనుల జీవనోపాధి పెంపుకై చర్యలు
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్
- పూసుకుంటలో గిరిజన గ్రామాభివృద్ధి సమీక్ష సమావేశం
- ఐటీడీఏ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు





**దమ్మపేట, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, పూసుకుంట గ్రామంలో గిరిజన గ్రామాభివృద్ధి సమీక్ష సమావేశం బుధవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ శాఖల అధికారులతో సమావేశమై, గిరిజనుల జీవనోపాధి పెంపు, గ్రామాభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా బి. రాహుల్ మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, గిరిజన కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు అందించడం ఐటీడీఏ ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. గవర్నర్ దత్తత తీసుకున్న కొండరెడ్ల గ్రామాల గిరిజన కుటుంబాల అభివృద్ధి కోసం టిల్లర్లు, తేనెటీగల పెంపకానికి బాక్సులు వంటి పరికరాలను ఐటీడీఏ ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. మారుమూల గ్రామాల్లో గిరిజన యువత, రైతులు ముందుకు రావడంతో 14 మంది రైతులకు బోర్లు, మోటార్లు, టిల్లర్ యంత్రాలు, టెంట్ హౌస్లు అందజేశామని తెలిపారు. ఆయిల్ పామ్ పంటలతో పాటు కూరగాయలు వంటి అంతర్ పంటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని సూచించారు. భూమిలేని కుటుంబాలు పుట్టగొడుగుల పెంపకం, గొర్రెలు, మేకలు, గేదెల పెంపకం ద్వారా డైరీ ఫార్మింగ్ ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు. "గిరిజనులు విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో చురుకుగా పాల్గొంటే అభివృద్ధి ఖాయం" అని రాహుల్ స్పష్టం చేశారు. గ్రామంలో 25 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే పామాయిల్ రైతులకు పూర్తి అవగాహన కల్పించేందుకు హార్టికల్చర్, వ్యవసాయ శాఖలు మరియు గ్రామ సెక్రటరీ సమన్వయంతో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. తేనెటీగల పెంపకంపై ఆసక్తి ఉన్న 25 మందికి యూనిట్లు అందజేస్తామని చెప్పారు. వెదురుతో కళాఖండాలు తయారు చేసే కుటుంబాలకు మార్కెట్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు కోరిన విద్యుత్ సౌకర్యం, పిండి మర, ఇస్తరాకుల తయారీ యూనిట్, నాటు కోళ్ల పెంపకం, ఇటుకల యూనిట్ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామసభ తీర్మానాల ద్వారా ప్రతిపాదనలు పంపితే వాటిని ఐటీడీఏ ఆమోదించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కొండరెడ్ల గ్రామాల అభివృద్ధికి ఐటీడీఏ అన్ని విధాల సహాయం అందిస్తుందని బి. రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారులు డేవిడ్ రాజ్, రాజారావు, దమ్మపేట తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, డి.ఇ బాపనయ్య, జేడీఎం హరికృష్ణ, ఉద్యానవన అధికారి కిషోర్, వ్యవసాయ అధికారి కేశవ రావు, సెరికల్చర్ నరేందర్, హెచ్ఓ సాయికృష్ణ, సిడిపిఓ హేమసత్య, ఈజీఎస్ ఏపీవో సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.